కాగజ్‌నగర్ మండలంలోని కోయవాగులో ప్రచారం చేస్తున్న కోనేరు మధులిక

సిర్పూర్(టీ) :చీలపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న కోనేరు వంశీకృష్ణ

పెంచికల్ పేట్ :కొండపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ ఉపాసి సంజీవ్

అభివృద్ధిని చూసి ఓటెయండి

కాగజ్‌నగర్ పట్టణంలో ప్రచారంలో భాగంగా కోనేరు రమాదేవికి మహిళల నీరజనం

సిర్పూర్(టీ), నవంబర్ 22: సిర్పూర్(టీ) నియోజ కవర్గంలో ఎమ్మెల్యే కోనప్ప చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటేయ్యాలని కోనేరు చారిటెబుల్ ట్రస్ట్ చైర్మన్ కోనేరు వంశీకృష్ణ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి చీలపల్లి గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోనప్ప అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, మరోసారి అవకాశం ఇస్తే మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్నారు. అదే విధంగా సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలుచేస్తున్నారన్నారు. అంతకుముందు చీలపల్లి గ్రామానికి వచ్చిన కోనేరు వంశీకి గ్రామస్తులు భాజ భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం తామంతా బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ఉన్నామనీ, ఎమ్మెల్యే కోనప్పకు గెలిచేందుకు కృషి చేయనున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కీజర్‌హుస్సేన్, యాదగిరి బ్రహ్మయ్య, ఈర్త సత్యనారాయణ, సుహేల్ అహ్మద్, తోట మహేశ్, మొయిజ్, శ్రీకాంత్, బోమ్మన శ్రీనివాస్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

• పెంచికల్ పేట్ మండలంలో..

పెంచికల్‌పేట్, నవంబర్ 22: మన గ్రామంలో ఎమ్మెల్యే కోనప్ప చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని సర్పంచ్ ఉపాసి సంజీవ్ కోరారు. బుధవారం మండలంలోని కొండపల్లి గ్రామంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదే ఏండ్లలో సీఎం కేసీఆర్ ,ఎమ్మెల్యే కోనప్ప సీసీ రోడ్ల నిర్మాణానికి దాదాపు ఒక కోటి రూపాయలను మంజూరు చేశారన్నారు. అలాగే బీటీ రోడ్డు మరొకటి, ఆరోగ్య ఉప కేంద్రం మంజూరు చేశారని చెప్పారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ, డోర్ పోస్టర్లు, ఈవీఎం మెషిన్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్రం సిద్దు, పొట్టే రాజన్న, ఉపాసి నారాయణ, భాస్కర్, సంతోష్, ఇస్తారి, నారాగౌడ్ పాల్గొన్నారు.

• జోరుగా ఇంటింటా ప్రచారం

చింతలమానేపల్లి , నవంబర్ 22 ః మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గ్రామస్తులకు వివరిస్తూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకు లు డుబ్బుల వెంకయ్య, జటోత్ ధన్‌రాజ్, కార్తిక్, మహేశ్, రాజన్న, అశోక్, మారుతి, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : రణవెల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కౌటాల: గుడ్లబోరిలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ రాందాస్, బీఆర్ఎస్ నాయకులు

• గడపగడపకూ ప్రచారం

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, నవంబర్ 22: ఇంటింటా ప్రచారంలో భాగంగా కాగజ్‌నగర్ మండంలంలోని కోయవాగు, చింతగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలలో కోనేరు ట్రస్టు చైర్మన్ వంశీ సతీమణి కోనేరు మధులిక ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయలని కోరారు. సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి మూడోసారి ఆశీర్వదించాలని కోనేరు మధులిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి గడపగడపకూ తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కోనేరు మధులికతో పాటు జిల్లా కోఅప్షన్ సభ్యులు సిద్ధిఖి, మండల కోఅప్షన్ మోహబూబ్ ఖాన్, భారాసా నాయకులు కలీం బేగ్, గోవిందుల రాజాన్న, వార్డు మొంబర్లు పాల్గొన్నారు.

• ఇంటింటా ప్రచారం

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, నవంబర్ 22: కాగజ్‌నగర్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డు నెంబర్ 5, 8, సర్దర్‌బస్తి కాలనీలో ప్రతి ఇంటి తలుపు తట్టి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరుతూ సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి కోనేరు రమాదేవి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి మూడోసారి ఆశీర్వదించాలని కోనేరు రమాదేవి బీఆర్ఎస్ నాయకులతో కలిసి గడపగడపకూ తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. సిర్పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కోనేరు కోనప్పను ప్రజలు మళ్లీ ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముమ్మరంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి కోనేరు రమాదేవి, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, కావేటి విజయ్ కుమార్, ఆయా కాలనీలా కౌన్సిలర్లు, నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

• కౌటాల మండలంలో..

కౌటాల, నవంబర్ 22: మండలంలో బీఆర్ఎస్ ఇంటింటీ ప్రచారం జోరుగా సాగుతుంది. మండలంలోని నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ తరుపున ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. బుధవారం మండలంలోని గుడ్లబోరి గ్రామంలో సర్పంచ్ ఫాలె రాందాస్, ఎంపీటీసీ ధనుర్‌కర్ వసంత్ రావుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ మ్యానిఫెస్టోను ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా వివరించి రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కోనేరు కోనప్పను అధిక మెజారిటితో గెలిపించాలని కోరారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు మోరేశ్వర్, సంతోశ్, మనుమంతు, ప్రేం కుమార్, మురళీ, వంశీ,వాయు,రాజన్న,ప్రదీప్ తదితరులు ఉన్నారు..

విద్యార్థులు చదువుపై నిర్లక్ష్యం చేయొద్దు

• రాష్ట్ర గిరిజన శాఖ అదనపు డైరెక్టర్ పద్మ

పెంచికల్‌పేట్,నవంబర్ 22 విద్యార్థుల చదువు పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ అదనపు డైరెక్టర్, రాష్ట్ర ప్రత్యేక అధికారి పద్మ అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లూరు ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల,ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్ ,స్టోర్ రూమ్, కిచెన్ ,పడకగదులు, నిర్మాణ పూర్తి దశలో ఉన్న అదనపు గదులను పరిశీలించారు. తరగతి గదిలో పలు అంశాలపై విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నల ద్వారా అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆరోగ్యం పట్ల, పాఠశాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి విద్యార్థి ఇంగ్లిషులో మాట్లాడే విధంగా తయారు చేయాలని సూచించారు. విద్యతోపాటు క్రీడ

పెంచికల్ పేట్ : స్టోర్ రూమ్ పరిశీలిస్తున్న గిరిజన శాఖ అదనపు డైరెక్టర్ పద్మ

సాంకేతిక పరిజ్ఞాన నైపుణ్యాన్ని నేర్పించాలన్నారు. విద్యార్థుల వసతుల కోసం డైనింగ్ హాల్, కిచెన్ ,డార్మెంటరీ కోసం ప్రతిపాదనలు పంపిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏటీడీవో కామార్ హుస్సేన్ హెచ్ఎం అశోక్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• జైనూర్ మండలంలో..

జైనూర్ నవంబర్ 22: మండలంలోని ఆశ్రమ గురుకుల బాలికల పాఠశాలను గిరిజన సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కమిషనర్ పద్మ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులు శ్రద్ధగా చదివి రానున్న 'పది' పరీక్షలకు సన్నద్ధమై 100% ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సూచించారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా పాఠశాల పరిసర ప్రాంతాలను సిబ్బంది పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం పాఠశాలలో ఉన్న కంప్యూటర్, స్టోర్ రూమ్, కిచన్ రూమ్, క్లాస్ రూమ్‌లు, సైన్స్ ల్యాబ్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో పుర్క ఉధవ్, డీఆర్పీ వామన్‌రావ్, జైనూర్ డివిజన్ ఏటీడీవో కే.పురుషోత్తం పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అన్నపూర్ణ వరి వంగడంపై క్షేత్ర ప్రదర్శన

నూజివీడు సీడ్స్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ , నవంబర్ 22 : కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం గ్రామ పంచాయతీ పరిధిలోని తుంగమడుగు గ్రామంలో రైతు కలవేన రమేశ్ వరి పొలంలో నూజివీడు సీడ్స్ వారి అన్నపూర్ణ వరి వంగడంపై క్షేత్రప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నూజివీడు సీడ్స్ వారు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో రైతులకు మేలైన విత్తనాలను ఎన్నుకోవడంపై కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ ఎ.రాజబాబు వివరించారు. నూజివీడు వారి సంధ్య, సింధు, పుష్కల్, సిరి, ఓంకార్, విన్నర్ వంగడాలని రైతులు ఖరీఫ్, రబీలో సాగు చేసి అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు తెలియజేశారు. దేశంలో రాష్ట్రం వరి పండించడంలో అగ్రగామిగా ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం రైతును వ్యవసాయపరంగా ప్రోత్సహించడం వల్ల రైతులు మేలైన విత్తనాలను ఎంచుకొని అధిక దిగుబడులు సాధించాలని ఆదర్శ రైతు చిట్ల రాములు కోరారు.కార్యక్రమంలో నూజివీడు సీడ్స్ ఏరియా సేల్స్ మేనేజర్ ఎ. రాజబాబు, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ మేకల సంతోశ్, ఉత్తమ రైతులు కనవేన రమేశ్, చిట్ల రవి, చిట్ల రాములు, గొల్ల మొండి, గ్రామ రైతులు పాల్గొన్నారు.